


మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

బుధవారం 26 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3




# వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

వనమహోత్సవం లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద ఈ రోజు మంగళవారం జిల్లాలో 2 లక్షల మొక్కలు నాటే బృహత్తర మెగా ప్లాంటేషన్ పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, ఈ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనాలని చెప్పారు. మంగళవారం వనమహోత్సవం కింద రాష్ట్రవ్యాప్తంగా సామూహికంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతున్నదని వివరించారు. అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటాలని ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పకుండా సాధించాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి, డీఎస్ఓ మోహన్ బాబు, డి డబ్ల్యు ఓ నరసింహారావు, ఎస్సీ సంక్షేమ అధికారి లత కలెక్టరేట్ సూపర్డెంట్లు, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

భానుపురి /సూర్యాపేట టౌన్



అనారోగ్యంతో బాధపడుతున్న జిల్లా కేంద్రానికి చెందిన కొండూరు రవి పిల్లల ఉన్నత చదువుల నిమిత్తం మంగళవారం సూర్యాపేట ఆర్యవైశ్య మిత్రుల ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ పేద ఆర్యవైశ్య విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రతి ఆర్యవైశ్యుడు సహకరించాలని కోరారు. ప్రతిభ గల విద్యార్థుల చదువులకు పేదరికం అడ్డుకావద్దని అన్నారు.భవిష్యత్తులో ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కొండూరు రవి మాట్లాడుతూ తన అనారోగ్య పరిస్థితులను తెలుసుకొని తన పిల్లల ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి వెంకటేశ్వర్లు, తప్సీ గాంధీ, చల్లా సత్యనారాయణ,కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, ఉప్పలంచు కృష్ణ,బచ్చు పురుషోత్తం, కొండా శ్రీనివాస్ చిత్తలూరి శ్రీధర్ రావు, కూన అర్జున్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవన విధానానికి మొక్కలే కీలకం

భానుపురి/మోతె




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం మోతే మండలం లోని రాంపురం తండాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో కలెక్టర్, ఎస్పీ పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలను పెంచడం వలన అవి మన భావితరాలకు కావలసిన ఫలాలను అందిస్తాయని అన్నారు అనంతరం మామిళ్లగూడెం హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ విద్యార్థులతో ముచ్చటించారు. విద్యాప్రగతి, పాఠశాలలో అందు తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక వసతుల గురించి, పిల్లల భోజనం, పిల్లలు హాజరు శాతం గురించి కలెక్టర్ హెడ్మాస్టర్ ని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో రాంపురం సర్పంచ్ బానోతు సత్తెమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డి, తాసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో సందీప్ కుమార్, హెడ్మాస్టర్ నళిని, ఎంపీఓ వంశీకృష్ణ, జర్నలిస్టులు, గ్రామ ప్రజలు.

# ప్రాజెక్టుల భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలి







భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశించిన సమయంలో ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కలెక్టర్ వివరించారు .మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి ప్రాజెక్టుల భూసేకరణ,ఆర్ అండ్ ఆర్, అటవీ భూముల పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ జిల్లాలో భూమి సేకరించిన రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ప్రాజక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ భూముల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులైన విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్దేశించిన సమయంలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని , భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, ప్రాజక్టులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ల పిడిఎఫ్ అకౌంట్లో ఉన్న మొత్తాన్ని లబ్ధిదారులకు చేరేలా చూడాలని, షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టుల పూర్తికి కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ బి హరిసింగ్, డి ఆర్ ఓ ప్రేమ్ రాజ్, ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, సూపర్డెంట్ శ్రీలత తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# మోతే మండలంలో హత్యకు గురైన దంపతుల కుటుంబానికి ప్రభుత్వ అండ

భానుపురి/మోతె.



మోతే మండలం బిక్యా తండాకు చెందిన భార్య, భర్తలు నాగులు, బుబా ఇటీవల దారుణ హత్యకు గురైన సందర్భంగా దంపతుల కుటుంబ సభ్యులకు జిల్లా యంత్రాంగం పూర్తి అండగా ఉంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ భరోసా కల్పించారు. మంగళవారం నాడు వారు స్వయంగా బిక్యా తండాలోని బాధిత దంపతుల నివాసానికి వెళ్లి, వారి కుమార్తెలు జ్యోతి, సంధ్య లను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా అట్రాసిటీ కేసు కింద రావాల్సిన ఆర్థిక సహాయంలో మొదటి విడతగా 50 శాతం 4.2 లక్షలు నగదును బాధితుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపి, అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఉత్తర్వులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఇలాంటి ఘోరమైన సంఘటన జరగడం అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పడానికి మరియు జిల్లా యంత్రాంగం వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడానికే తాము ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు ప్రతి చిన్న ఆధారాన్ని అత్యంత నిశితంగా సేకరిస్తున్నారని, చార్జ్‌షీట్‌ను త్వరగా సిద్ధం చేసి కోర్టుకు పంపుతామని చెప్పారు. నేరస్థులకు వీలైనంత త్వరగా కఠిన శిక్షలు పడేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని, ఈ జంట హత్యల కేసులో నిందితులను హత్య జరిగిన 24 గంటలు గడవక ముందే గుర్తించి రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు. కేసును అత్యంత పారదర్శకంగా, లోతుగా దర్యాప్తు చేయడానికి విచారణ అధికారిగా డీఎస్పీ నీ అధికారిని నియమించినట్లు తెలిపారు. నిందితులను కోర్టు ద్వారా తిరిగి పోలీస్ కస్టడీలోకి తీసుకుని, అన్ని కోణాల్లో విచారించి పక్కా ఆధారాలను రికార్డు చేస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేందుకు ఈ కేసులో నిపుణులైన అడ్వకేట్‌ను (Special Advocate) సహాయంగా నియమించామని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు పంపించి త్వరగా కేసును పరిష్కరించి నిందితులకు తొందరగా పెద్ద శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వేణు మాధవ్, స్థానిక తహసీల్దార్ వెంకన్న , సీఐ రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఇతర మండల అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర దేవాలయానికి అన్నపూర్ణ పురస్కారం రావడం పట్ల హర్షం

భానుపురి /సూర్యాపేట కల్చరల్



జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప, ఆంజనేయస్వామి వారి దేవాలయంకు దక్షిణ భారత దేశంలో ప్రముఖ దేవాలయాలకు మహాశాస్త్ర సేవా సంఘం అందించే ప్రతిష్టాత్మకమైన అన్నపూర్ణ పురస్కారం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆ దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక అభినందన సభను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అనంతుల రామలింగయ్య సాలమ్మ దంపతుల ఆధ్వర్యంలో 1979లో శివాలయ నిర్మాణం జరిగిందన్నారు. ఆ తర్వాత 2007లో దేవాలయ ధర్మకర్తలు, భక్తుల సహకారంతో త్రిశక్తి అయ్యప్ప ఆంజనేయస్వామి వారి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.నాటి నుండి దేవాలయంలో భక్తుల సహకారంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దక్షిణ భారతదేశంలో ఎంపిక చేసిన 12 దేవాలయాల్లో జిల్లా కేంద్రానికి చెందిన తమ దేవాలయం ఉండటం గర్వకారణమని అన్నారు.దేవాలయ ప్రధాన అర్చకులు రేంటాల సతీష్ కుమార్ శర్మ దేవాలయం లో నిర్వహిస్తున్న విశేష పూజలతో పాటు ఆయన చేస్తున్న కార్యక్రమాలను గుర్తించిన సంఘం గురుపురస్కారం అందజేయటం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, దేవాలయ ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్ గౌడ్,సందీప్, యుగేందర్, శివ, సుజాత, హంసవేణి,ఆలయ కమిటీ సభ్యులు తెడ్ల ప్రభాకర్, ఉపేందర్ రావు, వాసుదేవరావు, పెద్దిరెడ్డి భరత్, తోట శ్యాంప్రసాద్ రాజయ్య, భాస్కర్,చల్లా లక్ష్మీకాంత్,నాగుబండి లక్ష్మీకాంత్, అర్చకులు దుర్గాప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకకు రండి



భానుపురి/సూర్యాపేట టౌన్

ఈ నెల 28 శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకల( రాఖీ పౌర్ణమి) కు హాజరుకావాలని కోరుతూ శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం వైట్ హౌస్ లో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా శ్రీ సంతోషి మాత దేవాలయంలో అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవాలయంలో జరిగే రాఖీ ఉత్సవంలో పాల్గొనాలని కోరుతూ మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, కమిటీ సభ్యులు గోపారపు రాజు, చింత వెంకన్న, తల్లాడ కృష్ణమూర్తి, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసే వారిని ప్రోత్సహించాలి



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

నేత్రాలను దానం చేసే వారిని ప్రోత్సయించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ నందు 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల అవగాహన మరియు ప్రచార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఒక మహత్తరమైన సామాజిక సేవ అని, ఒక వ్యక్తి మరణానంతరం దానం చేసే నేత్రాలు ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదించే అవకాశం ఉందని తెలిపారు. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పుట్టిన శిశువు నుండి అన్నీ వయస్సుల వారికి నేత్ర రుగ్మతలను గుర్తించి, తగిన చికిత్స అందించి వారికి మంచి చూపుతో ఆరోగ్య కరమైన జీవితం అందించాలని, ప్రజలు నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించుకొని, తమ కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతను తెలియజే యాలని సూచించారు. స్కూల్స్ , కాలేజీ విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించాలని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ల నిర్వహణ కొరకు 90 రోజులలో ఆపరేషన్ థియేటర్ అందుబాటులోకి తేవాలని, మెడికల్ కళాశాలలో లైబ్రరీ నిర్వహణకు సంబంధించి 30 లక్షల లోగడ విడుదలైన నిధులను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం కలిగిన మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భముగా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యక్రమాలను సమర్ధవంతముగా అమలు పరుచుటకు రూ .50,000 మంజూరు చేశారు. "మీ కళ్లను మరణానంతరం మట్టిలో కలపకుండా, మరొకరి జీవితంలో వెలుగుగా మార్చండి -- నేత్రదానం చేయండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. నేత్రదానం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఆసుపత్రులు, నర్సింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు మరియు ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నేత్రదానం ప్రాముఖ్యతను వివరించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా,, పెండెం వెంకట రమణ తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నర్సింగ్ విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని "నేత్రదానం చేయండి -- మరొకరికి చూపును ప్రసాదించండి" అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిం టెండెంట్ డా,, శ్రవణ్ కుమార్, కంటి వైదులు డా,, యస్ రమేశ్ కుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. వెంకట రమణ, ప్రోగ్రాం అధికారి డా,, జి చంద్రశేఖర్, డా,, నాజియా తబస్సుం, డా,, శ్రీశైలం, డా,, వాసవి, వైద్య , ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

పర్యావరణ పరిరక్షణతో పాటు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పిలుపునిచ్చారు.పట్టణంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హరి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాలను జిల్లాలోని ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకాన్ని నిరంతర కార్యక్రమంగా కొనసాగించాలని అన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా అవి పెరిగే వరకు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పచ్చదనం పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. పట్టణంలో ఎక్కువ సంఖ్యలో చెట్లు పెంచితే వాతావరణంలో సమతుల్యత ఏర్పడి ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించేం దుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి ప్రతి చుక్కను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమాన్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీవుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు నాగుల వాసు, గండూరి రమేష్, స్థానిక కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి, ఈఈ కిరణ్, డీఈ ప్రణయ్ రెడ్డి,మేనేజర్ బుచ్చి బాబు ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు అజిముద్దీన్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్, వన మహోత్సవం ఇంచార్జ్‌లు వసుంధర,వసీం తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.97 ను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలి



భానుపురి/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు సాంకేతిక విద్యకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జీవో నెం.97 సంబంధించిన అంశాలపై మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్, శాసనసభ్యులు హరీష్ రావు కు బీసీ జేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భద్రబోయిన సైదులు వినతిపత్రం సమర్పించారు. స్టేట్ బోర్డు టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు, ఈ సెట్ ద్వారా బీటెక్ లాటరల్ ఎంట్రీ పొందే విద్యార్థులు, పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన వినతిపత్రంలో వివరించారు.జీవో నెం.97ను ఉపసంహరించడంతో పాటు ప్రస్తుత వ్యవస్థను కొనసాగించాలని కోరారు. సాంకేతిక విద్యలో ఇప్పటికే ఉన్న విధానాలు, పరీక్షా వ్యవస్థ, సర్టిఫికెట్లు, పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యావ కాశాలు దెబ్బతినకుండా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి సమస్య పరిష్కారమయ్యే దిశగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని హరీష్ రావు ను భద్రబోయిన సైదులు కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధి ంచిన ఈ అంశంపై అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపుని చ్చారు.పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యే మెరుగైన భవిష్యత్తుకు మార్గం. విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం పునరాలోచించాలి అన్నారు.

## కార్మిక ర్యాలీని జయ ప్రదం చేయండి




భానుపురి /సూర్యాపేట

సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావుపిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో మహాసభల గోడపత్రికను పత్రికలకు విడుదల చేసినారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ లో సెప్టెంబర్ 6న జరుగుతున్న కార్మిక ప్రదర్శనను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన స్పష్టమైన వైఖరితో అజెండాతో ముందుకు వెళుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని అలాంటి సంఘం మహాసభలను జయప్రదం చేయడం ద్వారా ఈ దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్న పాలకుల యొక్క పనితీరును మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమంలో దిశా నిర్దేశం చేసే విధంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ పేరుతో నల్ల చట్టాలను ముందుకు తీసుకువస్తుందని ఆ చట్టాలను రద్దు చేసే వరకు మా పోరాటం ఆగదనే విధంగా తీర్మానాలు చేపడతామని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు విధానానికి స్వస్తి చెప్పాలని ఆర్టీసీ సింగరేణి బొగ్గు గనుల సౌరక్షణకు ఏఐటీయూసీ ముందు ఉంటుందని ఆయన అన్నారు స్కీమ్ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ సలహాదారులు చామల అశోక్ గౌరవాధ్యక్షులు దంతాల రాంబాబు సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు టైలర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ హమాల్ యూనియన్ నాయకులు ఈటె దాసు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై బలప్రయోగం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

భానుపురి /సూర్యాపేట టౌన్




విద్యార్థులపై బలప్రయోగం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారం ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపిన ఘటనను నిరసిస్తూ ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత ఆదేశాల మేరకు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ ఆధ్వర్యంలో వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా తమ హక్కుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై కాల్పులకు బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులను కాపాడాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగుల వాసు, గుణగంటి హేమా సతీష్, కొనతం రాజేష్ రెడ్డి,సైదులు, డిసిసి కోశాధికారి కక్కిరేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరు వెంకన్న, ఇస్రార్,బైరు దుర్గయ్య, పంతంగి దశరథ, పడిదల రవి,వల్దాస్ రెబల్ శ్రీను,బండారు వెంకన్న, పిడమర్తి నాగరాజు,నరేందర్ నాయుడు,యూత్ కాంగ్రెస్ నాయకులు విజయ భాస్కర్, ఆకుల ప్రతాప్, మీసాల ప్రశాంత్, సంకరమద్ది సుధీర్ శ్రావ్య రెడ్డి, జావిద్ బేగ్, చింత సుధీర్, అజీమ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, చెంచల నిఖిల్ నాయుడు, ఫరూక్, అనిల్, శివ,సమీర్, అశోక్, సాయి, వినయ్, శ్రీనివాస్, సందీప్, అశోక్, మహేందర్, నరేష్,శివ, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం తృతీయ వార్షికోత్సవంకు ఆహ్వానం



భానుపురి /సూర్యాపేట టౌన్

నెమ్మికల్ శ్రీ దండు మైసమ్మ తల్లి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవం, బోనాల మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన ఆహ్వాన శుభపత్రికను మంగళవారం ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు, సిబ్బంది అందజేశారు.ఈ సందర్భంగా మహోత్సవానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నీ కోరారు.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా బుల్లెట్ ట్రైన్ సాధిస్తాం





మినీ ట్యాంక్ బండ్ పై మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో నినాదం



వాణిజ్య భవన్ వద్ద పాల్గొన్న నాయకులు



36 వార్డులో బీజేపీ నాయకులు కార్యకర్తలు



తాళ్ల గడ్డ చౌరస్తాలో మా రైలు బండి మాకు కావాలనే నినాదం



పీడీఎస్యూ ఆధ్వర్యంలో పొలికేక పోలికేక



తాళ్ల గడ్డలు కెక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో



34 వార్డులో లక్ష గొంతుకల పొలికేక



39వ వార్డు లో చల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో



శంకర్ విలాస్ సెంటర్ లో చల్లమళ్ళ నరసింహ ఆధ్వర్యంలో




గందూరి బ్రదర్స్ వద్ద లక్ష గొంతుల పొలికేక




మాకు రైలు బండి ఇవ్వండి ప్లే కార్డ్స్ తో చిన్నారి

**భానుపురి /సూర్యాపేట టౌన్**

బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాదనకై బుల్లెట్ ట్రైన్ సాదన అఖిలపక్షల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమం లో భాగంగా మంగళవారం లక్ష గొంత ుకలతో పొలికేకకు పిలుపునివ్వగా అనూహ్యంగా విధుల్లోకి జనం చేరి బుల్లెట్ ట్రైన్ ఉద్యమానికి కుల, మత, లింగ బేదం లేకుండా అన్ని వర్గాల వారు మద్దతు, ఊపును ఇచ్చారు. సూర్యాపేటలో జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్, రైల్వే కారిడార్ సాదనకై బుల్లెట్ ట్రైన్ సాదన అఖిలపక్షల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమం ఉవ్వెత్తున సాగుతుంది. గత 12రోజులుగా వివిధ పార్టీలు, సంఘాలకు అతీతంగా రిలే దీక్షలు నిర్వహించడంతో పాటు ప్రజాప్రతినిధులను కలసి వినతిపత్రాలు అందజేస్తున్నారు. బుల్లెట్ ట్రైన్ సాదనకై జరుగుతున్న ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లెందుకు మంగళవారం రాత్రి 7గంటలకు నిర్వహించిన రైలుకై లక్ష గొంతుకల పోలికేకలో ప్రజలు తమ గొంతు వినిపించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వీది వీదిన అడుగడుగున ప్రజలు పిడికిలి బిగించి మాకు బుల్లెట్ ట్రైన్ కావాలని నినదిస్తూ పోలికేక వేశారు. బుల్లెట్ ట్రైన్ కోసం నిర్వహించిన లక్ష గొంతుకల పోలికేక కార్యక్రమం బుల్లెట్ ట్రైన కోసం ఉద్యమిస్తున్న నాయకుల్లో కొండంత బలాన్ని ఇవ్వడంతో పాటు ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసేలా మార్గాన్ని చూపింది. మినీ ట్యాంక్ బండ్, 60 ఫీట్లు రోడ్డు, పొట్టి శ్రీరాములు సెంటర్, ఎస్ వి డిగ్రీ కళాశాల నుంచి కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వరకు, కొత్త బస్టాండ్ తో పాటు ప్రతి ప్రాంతంలో పెద్ద ఎత్తున జనం విధుల్లోకి వచ్చి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కేవలం సూర్యాపేటలో మాత్రమే రైలుమార్గం లేకపోవడం అంటే మన ప్రాంతం ఎంత వివక్షతకు గురవుతుందో అర్ధమవు తుందన్నారు. రైల్వే సౌకర్యం లేక పోవడంతో ఈ ప్రాంతం అర్ధికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు బుల్లెట్ ట్రైన్లలో ఒక ట్రైన్ ను 65వ జాతీయ రహదారి సమాంతరంగా సూర్యాపేట మీదుగా తీసుకెళ్లేందుకు మొదట ఆలైన్మెంట్ చేయగా తరువాత దాన్ని జనాభా లేని ప్రాంతాలకు అసలు రైలు అవసరం లేని చోటకు తీసుకెళ్లడం మన దురదుష్టమన్నారు. రైల్వే లైన్ సూర్యాపేట ప్రజల చిరకాల వాంచ అని అందుకు జరుగుతున్న ఉద్యమంలో ఎన్ని అటుపోట్లు ఎదరైనా ముందుకెళ్ళి బుల్లెట్ ట్రైన్ ను సాధించి తీరుతామన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు ఈ విషయంలో జోక్యం చేసుకొని మొదట సూర్యాపేటకు కేటాయిం చిన బుల్లెట్ ట్రైన్ ఆలైన్మెంట్ను పునరుద్దరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ఆలైన్మెంటు మార్చకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. సూర్యాపేటకు బుల్లెట్ట్రైన్ సాధనకు బుల్లెట్ ట్రైన్ సాదన అఖిలపక్షలు ఇచ్చే ప్రతి పిలుపులో ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజా ప్రతినిదులు, నాయకులు, కుల సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని లక్ష గొంతుకల పోలికేకలో తమ గొంతు వినిపించారు.

# 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమా..?

**-జీ.ఓ నెం 97 రద్దు చేయాలని ఆర్డీవో కు ఏఐఎఫ్డీఎస వినతి**

**నల్గొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ. నెం. 97తో 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందని ఏఐఎఫ్డీఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశీ మాట్లాడారు. పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని.జీ.ఓ. నెం 97 ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ లు విడుదల చేయకపోవడం వల్ల 14 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పై చదువులు, ఉద్యోగాల కోసం సర్టిఫికెట్లు కావాలని వెళ్తే కాలేజీ యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సత్వరమే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డీఎస్ నాయకులు కిరణ్, పృథ్వి, మధు, మనోహర్, క్రాంతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

